రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

రౌడీ షీటర్లకు సిఐ వార్నింగ్

వికారాబాద్ జిల్లా ప్రతినిది ఫిబ్రవరి13 ;ప్రభాతవార్త : రౌడీ షీటర్లు తమ ప్రవర్తన మార్చుకోకుంటే కఠినంగా వ్యవహరిస్తామని తాండూరు రూరల్ సిఐ అశోక్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. మంగళవారం యాలాల పోలీస్ స్టేషన్‌లో ఆరుగు రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సమాజంలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కల్పించినా ఉపేక్షించబోమని హెచ్చరించారు.

మహిళల భద్రతే షీ టీమ్ లక్ష్యం..

షాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : మహిళల భద్రతకు షీ టీమ్ ఎప్పుడు అందుబాటులో ఉంటుందని షీటీమ్ చేవెళ్ల ఏఎస్సై పద్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శ్రీచైతన్య స్కూల్‌లో మహిళల భద్రతపై విద్యార్థినులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... మహిళలను వేధిస్తే చర్యలు తప్పవన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా షీటీంలను ఏర్పాటు చేసిందన్నారు. కొందరు ఆకతాయిలు మహిళలు, విద్యార్థినీలను అల్లరి చేస్తే వెంటనే 100కు డయల్ చేయాలన్నారు. సైబరాబాద్ వాట్సాప్ నెం.9490617444, లేదా చేవెళ్ల షీటీమ్ సెల్ నెం.9493625379కు ఫోన్ చేస్తే వెంటనే పోలీసులు వచ్చి వారిపై తగు చట్టపరమైన చర్యలు తీసుకుంటారన్నారు. ముఖ్యంగా బస్టాండ్, రోడ్డుపైన వెళ్తుంటే మహిళలపై ఎవరైన ఆకతాయిలు అసభ్యకరంగా ప్రవర్తిస్తే వెంటనే మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. అదేవిధంగా బాల్యవివాహాలు, సైబర్‌క్రైం, ఆన్‌లైన్ మోసాలు, ట్రాఫిక్ చట్టాలు, భరోసా సెంటర్, ఆపరేషన్ స్మైల్, విద్యార్థినీలకు భద్రతపై వారికి క్లుప్తంగా వివరించారు. కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, ఉపాధ్యాయులు శ్రీరాములు, పోలీస్ సిబ్బంది వైద్యనాథ్, మల్లేశం, రవీందర్, విద్యార్థినీలు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు

దేశంలోని అన్ని గ్రామాలను స్మార్ట్ విలేజ్‌లుగా తీర్చిదిద్దేందుకు కృషి

-చీమల్‌దరి గ్రామం దేశానికే రోల్ మాడల్‌గా నిలిచింది..

-టెలి కమ్యునికేషన్ కేంద్ర మంత్రి దేవుసిన్ చౌహాన్

వికారాబాద్,ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: దేశంలోని అన్ని గ్రామాలను స్మార్ట్ విలేజెస్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని టెలి కమ్యునికేషన్ కేంద్ర మంత్రి దేవుసిన్ చౌహాన్ అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండలం చీమల్‌ధరి గ్రామాన్ని కేంద్ర మంత్రి సందర్శించారు. చీమల్‌ధరి గ్రామం దేశంలోనే మాడల్ గ్రామంగా ఎంపికైన సందర్భంగా గ్రామాన్ని కేంద్ర మంత్రి సందర్శించి పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, ఆధార్ సెంటర్‌లను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ, దేశంలోని 6 లక్షల గ్రామాలకు ఇంటింటికి డిజిటల్ సేవలను ప్రధాన మంత్రి అంధించడం జరిగిందని తెలిపారు. గ్రామాలు, పట్టణాలు అనుసంధానం కావాలంటే డిజిటలైజేషన్ ఎంతో అవసరమని అన్నారు. దేశాభివృద్ధికి డిజిటలైజేషన్ అనుసంధానం ఎంతో తోడ్పాటునందిస్తుందని అభిప్రాయం పడ్డారు. డ్వాక్రా మహిళలు వారి ఉత్పత్తులను డిజిటలైజేషన్‌లో ద్వారా అంతర్జాతీయ స్థాయిలో విక్రయించుకోవచ్చని సూచించారు. చీమల్‌ధరి గ్రామంలో ఇంటింటికి బీఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్ సేవలు ఉండటం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. గ్రామంలో స్మార్ట్ డిజిటల్ స్కూల్, అంగన్‌వాడీ కేంద్రంలో న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టమ్, ఆధార్ సెంటర్‌లో బీఎస్ఎన్‌లో సేవలు ఏర్పాటు చేసి, దేశానికి రోల్ మాడల్‌గా నిలిచేలా చీమల్‌ధరి గామ్రాన్ని అభివృద్ధి పరిచిన ఆ గ్రామ మాజీ సర్పంచ్ నర్సింహ్మారెడ్డి ని ఆయన అభినంధించారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ చాగంటి శ్రీనివాస్, ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ సుజాత, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ పి.సునీతారెడ్డి, వికారాబాద్ ఆర్డీఓ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న టెలి కమ్యునికేషన్ కేంద్ర మంత్రి దేవుసిన్ చౌహాన్

ఫరూఖ్‌నగర్ ఎంపీడీఓగా బన్సీలాల్

- వికారాబాద్‌కు బదిలీ అయిన వినయ్‌కుమార్

షాద్‌నగర్, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎంపీడీఓల బదిలీల్లో భాగంగా ఫరూఖ్‌నగర్ మండలానికి సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువు ఎంపీడీఓ బన్సీలాల్ బదిలీ పై రావడం జరిగింది. ఈ మేరకు మంగళవారం సాయంత్రం ఆయన ఫరూఖ్‌నగర్ మండల ఎంపీడీఓగా పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇక్కడి పరిస్థితులను, స్థితిగతులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గత 20 నెలలుగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎంపీడీఓ వినయ్‌కుమార్ వికారాబాద్‌కు బదిలీపై వెళ్లారు.

విటమిన్ ఏ తో కంటి చూపు మెరుగు

-చేవెళ్ల ఆర్డీవో సాయిరాం,జిల్లా ఉపవైద్యాధికారి దామోదర్

చిన్నారులకు చుక్కల మందు వేస్తున్న ఆర్డీవో సాయిరాం.

చేవెళ్ల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : 9 నెలలు నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు విటమిన్ ఏ చుక్కల మందు వేయించాలని చేవెళ్ల ఆర్డీవో సాయిరాం తెలిపారు. చేవెళ్ల మండల కేంద్రంలోని అంగన్‌వాడి సెంటర్‌లో మంగళవారం జిల్లా ఉపవైద్యాదికారి దామోదర్ తో కలిసి విటమిన్ ఏ చుక్కల మందును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సాయిరాం మాట్లాడుతూ.. విటమిన్ ఏ వేయించడం వల్ల పిల్లల కంటి చూపు మెరుగు పడుతుందని తెలిపారు. కంటిచూపు దెబ్బతినకుండా ఉండడానికి విటమిన్ ఏ చుక్కల మందు వేయించాలని సూచించారు. పిల్లలకు తినిపించే ఆహారంలో విటమిన్ ఏ తక్కువగా ఉంటుందని తెలిపారు. అనంతరం జిల్లా ఉపవైద్యాధికారి దామోదర్ మాట్లాడుతూ... చిన్నారులకు విటమిన్ ఏ మందు వేయడం వల్ల రోగనిరోధక శక్తి మెరుగుపడటంతో పాటు ఆరోగ్యానికి ఎంతో అవసరమన్నారు. విటమిన్ ఏ లోపం కారణంగా రేచీకటి సమస్య వచ్చే ప్రమాదముందన్నారు. ఈ నెల 13 నుంచి 18 వరకు విటమిన్ ఏ చుక్కల మందు పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ గోపాల్‌రెడ్డి, సంతోష మయూరి, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ వేదశ్రీ, స్వర్ణలత, అంగన్‌వాడి, టీచర్లు ప్రవీణ, ఉమారాణి, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

చెరువులు, నాలాల ఆక్రమణపై ఎంపిపి ఆందోళన

-చర్యలకు అధికారులకు ఆదేశాలు

వెంకటాపూర్ నాడెంచెరువును పరిశీలిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: ప్రభుత్వ భూములు, చెరువులు, నాలాలు ఆక్రమణకు గురవుతున్నా అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని సర్వేనంబర్ 808 లోని ప్రభుత్వభూమి, మెయిన్‌రోడ్డులో దుర్గమ్మగుడి వద్ద నాలా కల్వర్టు వద్ద గోడ నిర్మాణం, వెంకటాపూర్ నాడెం చెరువులో నిర్మాణాలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. భూముల ధరలు పెరిగిపోవడంతో సర్కార్ స్థలాలు, చెరువు బఫర్‌జోన్ లలో పరిధిలోని స్థలాలు ఆక్రమిస్తున్నారని అధికారులు చూసినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. చౌదరిగూడ స్వర్ణగిరికాలనీ నుంచి వరదనీరు వెళ్లే నాలా కల్వర్టు వద్ద ప్లాట్ యాజమాని గోడ నిర్మాణం చేస్తున్నారని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఎంపిటిసి పులకంటి భాస్కర్‌రెడ్డి, ఇరిగేషన్ ఏఇ పరమేశ్, గిర్దావర్ పద్మనాభాచారీ, బిల్‌కలెక్టర్ రమేశ్ తదితరులు ఉన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ పనులపై ఫిర్యాదు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో మైసమ్మగుట్టపై ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ పనులు చేస్తున్నారని 11వ వార్డు కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్ మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సర్వేనంబర్లు 506, 527, 543/3 నుంచి బై9 వరకు ఉన్న మైసమ్మగుట్టపై 115 ఎకరాలలో నిశిజ ఇంఫ్రా సంస్థ పేరుతో గంగాధరరావు ఇతరులు హెచ్ఎండిఏ లేఔట్ చేస్తున్నారని నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్ చేస్తుండటంతో అంబేద్కర్ నగర్‌లో ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయని, పరిసరాల్లో మూగజీవాలకు రాళ్లతో దెబ్బలు తగులుతున్నాయని తెలిపారు. గుట్టపై రాళ్లు వేసి మట్టితో నింపుతూ చదును చేస్తూ ప్లాట్లుగా తయారు చేస్తున్నారని దీంతో భవిష్యత్తులో స్థలాలు కొనుగోలు చేసే వారికి నష్టం జరిగే ఆస్కారముందని ఈసమస్యపై పలుసార్లు అధికారులకు తెలియజేసినా ఏలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. అధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకొని హెచ్ఎండిఏ నిబంధనల ప్రకారం ప్లాట్లు చేసేలా చూడాలని కౌన్సిలర్ మల్లేశ్ కోరారు.

ఫీర్జాదిగూడ, బోడుప్పల్‌లో పర్యటించిన కలెక్టర్ గౌతమ్

.మేడ్చల్ జిల్లా ఫీర్జాదిగూడలో పర్యటించిన జిల్లా కలెక్టర్ గౌతమ్, పాల్గొన్న మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, పాల్గొన్న కమిషనర్లు, అధికారులు,తదితరులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త ఫీర్జాదిగూడ, బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ల పరిధిలో మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పర్యటించారు. మేడ్చల్ జిల్లా ఫీర్జాదిగూడ, బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పార్కులను, డంపింగ్‌యార్డులను, మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని డంపింగ్ యార్డు డ్రై రిసోర్సు సెంటర్‌ను మేయర్ జక్కా వెంకట్‌రెడ్డితో కలిసి సందర్శించారు. అక్కడ జరుగుతున్న తడిచెత్త, పొడిచెత్తగా మా ర్చె ప్రాసెస్ గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రాసెస్ చేసిన వ్యర్థ పదార్థాలను జవహ ర్‌నగర్ డంపింగ్‌యార్డుకు పంపించటం జరుగుతుం దని అధికారులు వివరించారు. ఆ తరువాత బుద్ధనగర్ లోని పార్కును ఆయన సందర్శించి పాదచారులకు కావలసిన వసతుల గురించి అడిగి తెలుసుకుని అవస రం సదుపాయాలను కల్పించాలన్నారు. ఆ తరువాత బోడుప్పల్‌లోని లక్ష్మినగర్‌లోని హుడా పార్కును సందర్శించారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ సందర్శకులకు మెరుగైన సదుపాయాలు కల్పిం చాలని అన్నారు. పిల్లలు, పెద్దలు ఆడుకోవటానికి అనువుగ ఉండే విధంగ ఆట స్థలాల అభివృద్ధికి సేద తీర్చటానికి మరి కొన్ని పార్కులు అందుబాటులోకి ఉంచాలన్నారు. అక్కడి నుంచి మల్లిఖార్జునగర్‌లోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను కలెక్టర్ సందర్శించి తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఎంత కష్టపడి చదివితే మీ భవిషత్‌ను ఉన్నత శిఖరాలకు తీసుకవెళ్తుందన్నారు. వసతి గృహంలో భోజన పట్టిక ప్రకారం భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వీధి వ్యా పారుల కోసం నిర్మాణంలో ఉన్న వెజ్‌నాన్‌వెజ్ మార్కె ట్‌ల భవన సముదాయంను సందర్శించి నిర్మాణ పనుల ను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆ తరువాత బోడు ప్పల్‌లోని చెరువును సందర్శించి సుందరీకరణ పనుల పై కలెక్టర్ సమీక్షించారు. చిన్న నీటిపారుదల శాఖ, మున్సిపల్, రెవెన్యూ శాఖల సమన్వయంతో రా చెరువును సుందరీకరణ చేయాలని కలెక్టర్ అధికారులకు సూ చించారు. ఈ కలెక్టర్ పర్యటనలో బోడుప్పల్,ఫీర్జాది గూడ మున్సిపల్ కార్పోరేషన్‌ల కమిషనర్లు వేణుగో పాల్‌రెడ్డి, నమ్య ఇస్లావత్, మేడిపల్లి తహసీల్దార్ హసీనా, అధికారులు పాల్గొన్నారు.



.మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించి తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ గౌతమ్ దృశ్యం

చౌదరిగూడలో నాలాలో ఆక్రమణల కూల్చివేత

చౌదరిగూడలో నాలా స్థలంలో నిర్మించిన గోడను కూల్చివేస్తున్న దృశ్యం

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: వరదనీటి నాలాలను ఆక్రమిస్తే చర్యలు తప్పవని ఇరిగేషన్ ఏఇ పరమేశ్ స్పష్టం చేశారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ మెయిన్‌రోడ్డు దుర్గమ్మ గుడి పక్కన నాలా స్థలం నిర్మించిన గోడను మంగళవారం కూల్చివేశారు. స ్వర్ణగిరికాలనీ, యాదాద్రినగర్, విజయపురికాలనీల ఎగువ నుంచి వర్షాలకు వరదనీరు పెద్దఎత్తున ఇక్కడ నాలా ద్వారా వస్తుంది. గతంతో చౌదరిగూడ పరిధిలోని పలు కాలనీలు భారీ వర్షాలకు మంపుకు గురయ్యాయి. కాగా వరదనీటి కాలువలో ప్లాట్లు కల్గిన వ్యక్తి గోడ నిర్మాణం చేపట్టగా ఎంపిపి సుదర్శణ్‌రెడ్డి, పంచాయతీ అధికారులు పరిశీలించి పనులు నిలిపివేయించినప్పటికి తిరిగి గోడను నిర్మించగా ఎంపిపి, అధికారులు మంగళవారం మరోసారి చూసి వెంటనే తొలగించాలని ఆదేశించగా ఇరిగేషన్ ఏఇ పరమేశ్ వెళ్లి సిబ్బందితో జేసిబితో గోడను ధ ్వంసం చేయించి నిర్వహకులను హెచ్చరించారు.

కుక్కల దాడిలో 50 గొర్రెలు మృతి

దోమ.ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : కుక్కల దాడిలో గొర్రెలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామములో సోమవారం నాడు రాత్రి జరిగింది.బాదితుడు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి గ్రామానికి చెందిన కుంట మల్లేశం తన 70 గొర్రెలను పొలములోని షెడ్డులో వేసి ఇంటికి వచ్చినాడు.మంగళవారం నాడు ఉదయం పొలంలోని షెడ్డు దగ్గరకు వెళ్ళి చేడగా వాటిలో 50 గొర్రెలు మృతిచెందినట్లు మరో 20 గొర్రెలు గాయాలతో బాదపడుతున్నట్లు మల్లేశం తెలిపాడు.కుక్కల దాడిజరిగిందా లేదా ఇంకా ఏమైన దాడి చేశాయా అని సందేహం వ్యక్తం చేస్తున్నాడు.గత సంవత్సరం కూడ గ్రామంలో ఇలాగానే జరిగిందని మల్లేశం తెలిపాడు.చిన్న గొర్రె పిల్లలను తెచ్చి పెద్దచేసి అమ్ముడు వచ్చేవరకు పెంచినాని,మృతి చెందిన గొర్రెల విలువ అయిదు లక్షలు ఉంటుందని బాదితుడు తెలిపాడు.ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాడు.

కుక్కలదాడిలో మృతి చెందిన గొర్రెలు

నేటి నుండి శెట్టిపల్లిలో వార్షిక బ్రహ్మోత్సవాలు

-ఫిబ్రవరి14 నుండి 18వరకు ఉత్సవాలు

-శోభాయమానంగా దర్శనం ఇస్తున్న ఆలయం

బ్రహ్మోత్సవాలకు సిద్ధమైన శెట్టిపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం

విస్రత ప్రచారం చేస్తున్న ఉత్సవ కమిటీ ప్రతినిధులు

ఆమనగల్లు, ఫిబ్రవరి13, ప్రభాతవార్త: ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలోని శ్రీ అలివేలు మంగా సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నేటి నుండి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 14 నుండి 18వరకు నాల్గు రోజుల పాటు కొనసాగేలా నిర్వహకులు ఏర్పాట్లు చేశారు. ప్రతి ఏడాది లాగే ఈఏడాది కూడా ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరిపించేందుకు తాజామాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవిసత్యం, ఆలయ చైర్మన్ సింగిని శ్రీనివాస్, ఆలయ వ్యవస్థాపక ట్రస్టు కోట్ల సంధ్య జగన్, మాజీ ఉపసర్పంచ్ టి. వెంకటయ్యలు ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ సకల ఏర్పాట్లు గావించారు. ఉత్సవాలను పురష్కరించుకుని ఆలయాన్ని రంగులతో అద్ది సర్వాంగ సుందరంగా తయారు చేశారు. విద్యుత్ దీపాల వెలుగులతో ఆలయం జిగేలుమంటుంది. ఆలయ పరిసరాలను శుభ్రంగా తీర్చిదిద్దారు. గ్రామ ప్రజలతో పాటు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి భారీగా భక్తులు తరలివస్తుంటారు. అలివేలు మంగా సమేత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వానం ముద్రించి గత వారం నుండి విస్రత ప్రచారం చేస్తున్నారు. ఉత్సవాల సంధర్భంగా నిర్వహించే స్వామివార్ల కళ్యాణం ప్రధాన ఘట్టాన్ని ఈఏడాది కూడా ఘనంగా నిర్వహించేలా చర్యలు చేపట్టారు. కాగా బ్రహ్మోత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి....మొదటిరోజు ఫిబ్రవరి 14న బుధవారం గణపతి పూజ, పుణ్యహవాచనమ్, నాందీ, అంకురార్పణ, స్వామికి అభిషేకము, దీక్షాధారణ, హారతి, మంత్ర పుష్యము, తీర్థ ప్రసాద వితరణతో ఉంటాయి. రెండవరోజు ఫిబ్రవరి 15 గురువారం ప్రాత:కాల పూజలు, లోక కళ్యాణార్థము వేంకటేశ్వరస్వామి కళ్యాణము, తీర్థ ప్రసాద అన్న ప్రసాద వితరణ, ఫిబ్రవరి 16 శుక్రవారం తెల్లవారుజామున స్వామి వారి రథోత్సవము, హారతి, రథసప్తమితోపాటు అదేరాత్రి బ్రహ్మంగారి త్రిరాత్రి నాటకోత్సవ కార్యక్రమము (మూడు రోజులపాటు) ఉంటాయి. ఫిబ్రవరి 17న శనివారము ఛక్రతీర్థము, ఆశీర్వచనము, ఫిబ్రవరి 18 ఆదివారం ముగింపు కార్యక్రమములతో ఉత్సవాలు ముగుస్తాయి. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలిని తాజామాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవిసత్యం కోరారు.

గత ప్రభుత్వం విద్యాసంస్థలను భ్రష్టు పట్టించింది

- సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీచంద్‌రెడ్డి

- ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, తదితరులు

షాద్‌నగర్, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త) : గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా సంస్థల్లో కనీస మౌళిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని, విద్యావ్యవస్థలను భ్రష్టు పట్టించి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడిందని సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీచంద్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలను స్థానిక ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కాశీనాథ్‌రెడ్డి తదితరులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో నెలకొన్న సమస్యలను, తరగతి గదులను పూర్తిగా పరిశీలించి ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాల తీరు ఇలా ఉంటే ఎలా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక మీడియాతో ఆయన మాట్లాడుతూ... న్యాయ యాత్రలో భాగంగా షాద్‌నగర్ నియోజకవర్గంలో చేపట్టిన పాదయాత్రలో చాలా మంది విద్యార్థులు షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ,జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రాలు అందజేస్తున్నారని అందుకే నేడు కళాశాలను సందర్శించడం జరిగిందని ఆయన వివరించారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గెలిచిన వెంటనే స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెలకొన్న సమస్యలపై సంబంధిత అధికారులతో సహితం మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. ఇంకా ఇతర సమస్యలపై సహితం ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని త్వరలోనే ఇక్కడి విద్యార్థుల సమస్యలు తీర్చబోతున్నామని ఆయన హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం విద్యారంగ సంస్థలను పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని ఆయన మండిపడ్డారు. కనీస మౌళిక వసతులు కల్పించడంలో విఫలమై విద్యార్థుల భవిష్యత్తును ఆగమ్యగోచరంగా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే శంకర్ సహకారంతో ఈ కళాశాలకు కావాల్సిన నిధులు మంజూరు చేయించి మరింత అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే శంకర్ విజన్ ఉన్న నాయకుడని విద్యార్థుల సమస్యలు తీర్చుతారని ఆయన కొనియాడారు. అనంతరం కళాశాల అధ్యాపక బృందం సీడబ్ల్యూసీ సభ్యులు వంశీ, స్థానిక ఎమ్మెల్యే శంకర్‌లను శాలువా, పూలమొక్కలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాబర్‌ఖాన్, చెందితిరుపతిరెడ్డి, ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, లింగారెడ్డిగూడ ఆశోక్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఖాదీర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

తరగతి గదిని పరిశీలిస్తున్న వంశీ, ఎమ్మెల్యే శంకర్, తదితరులు.

ఎంఎంటిఎస్, ఆర్ఓబీకి కృషి చేసిన ఎంపిపికి సత్కారం

ఎంపిపి సుదర్శణ్‌రెడ్డిని సన్మానిస్తున్న బిజెపి నాయకులు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ వరకు ఎంఎంటిఎస్ రైలు నడపాలని, జాతీయ రహదారిపై ఆర్ఓబీ నిర్మాణం చేయాలని ఎంపిపి ఏనుగు సుదర్శణ్‌రెడ్డి ఇటీవల దిల్లీలో రాజ్యసభసభ్యులు కె.లక్ష్మణ్‌కు వినతిపత్రం అందజేయగా ఆయన కేంద్ర రైల్వే, జాతీయరహదారుల మంత్రులకు లేఖలు రాయడంతో వారు ఆమోదించారు. ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలతో ఎంఎంటిఎస్ రైల్వేట్రాక్ నిర్మాణం పూర్తి చేయగా ఇంకా ప్రారంభించకపోవడంతో ప్రజలకు ఎంఎంటిఎస్ సేవలు అందుబాటులోకి రాలేదని, జాతీయరహదారి (163)లో పలు చోట్ల రహదారి దాటడానికి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ప్రమాదాలు జరుగుతున్నాయని ఎంపిపి సుదర్శణ్‌రెడ్డి, ఎంపీ లక్ష్మణ్‌కు వినతి ద్వారా కోరగా బైపాస్ రహదారి చౌరస్తా, మైసమ్మగుట్ట, ఎన్‌టిపిసి చౌరస్తాను ఎన్‌హెచ్ఏఐ అధికారులు పరిశీలించి వెళ్లారు. ఎన్ఎఫ్‌సీనగర్ సమీపంలో ఆర్ఓబీపి నిర్మించేందుకు అనుమతి ఇవ్వగా ఎంఎంటిఎస్ కూడా నడుపుతామని ఎంపీ లక్ష్మణ్ ఎంపిపికి లేఖను పంపించారు. ఈసందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సుదర్శణ్‌రెడ్డిని బిజెపి నాయకులు సన్మానించి కేంద్రమంత్రి అశ్వినివైష్ణవ్, నితిన్‌గడ్కరీలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కౌన్సిలర్ మేకల పద్మారావు, బసవరాజుగౌడ్, శివనాయక్, నరేశ్, మచ్చేందర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, కృష్ణగౌడ్, బాలుయాదవ్, అనిల్‌గౌడ్, వెంకటేశ్, మహేశ్, ప్రవీణ్, రాజశేఖర్‌రెడ్డి, వంశీ, రాము తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ నూతన ఎంపిడిఓగా గీతారెడ్డి

-ఎంపిడిఓ అరుణ జిన్నారంకు బదిలీ

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎల్.గీతారెడ్డి నియమితులయ్యారు. ఘట్‌కేసర్ ఎంపిడిఓగా ఆరు సంవత్సరాల పాటు పనిచేసిన యేళ్ల అరుణరెడ్డి సంగారెడ్డి జిల్లా జిన్నారంకు బదిలీ అయ్యారు. కొన్ని సంవత్సరాల తర్వాత పంచాయతీరాజ్ శాఖలో ఎంపిడిఓలను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమీషనర్ అనిత రామచంద్రన్ ఎంపిడిఓ బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. ఘట్‌కేసర్ ఎంపిడిఓగా యేళ్ల అరుణరెడ్డి 2017 డిసెంబర్ నుంచి విధులు నిర్వహిస్తున్నారు. 6 సంవత్సరాల 2 నెలల పాటు పనిచేసిన అరుణరెడ్డిని సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలానికి బదిలీ చేశారు. యాదాద్రిభువనగిరి జిల్లా నుంచి లెంకల గీతారెడ్డి ఘట్‌కేసర్‌కు బదిలీపై వస్తున్నారు. బుధవారం గీతా రెడ్డి ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని అధికార వర్గాల ద్వారా తెలిసింది.

బిజెపి మండల అధ్యక్షుడిగా ఓంకార్‌యాదవ్

న్యాల్‌కల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడిగా వడ్డి గ్రామానికి చెందిన ఓంకార్‌యాదవ్‌ను నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఉత్తర్వులు అందచేశారు. ఇంతవరకు మండల అధ్యక్ష బాధ్యతలు నిర్వహించిన అత్పూర్ గ్రామానికి చెందిన ఏక్‌నాథ్‌పాటిల్‌ను తప్పించి ఓంకార్‌యాదవ్‌కు పార్టీ అధిష్టానం అవకాశం కల్పించింది.కాగా ఓంకార్‌యాదవ్ విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్, ఏకల్ విద్యాలయ జిల్లా స్థాయి బాధ్యతలు నిర్వహించారు. మండల బాధ్యతలు అప్పగించిన పార్టీ జిల్లాఅధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, ఉపాధ్యక్షులు మల్లికార్జున్‌పాటిల్‌కు, సహకరించిన నియోజకవర్గ, మండల బాధ్యులకు ఓంకార్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఝరాసంగం మండల అధ్యక్షుడిగా బంటు విశ్వనాథ్

ఝరాసంగం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: భారతీయ జనతాపార్టీ ఝరాసంగం మండల అధ్యక్షుడిగా బంటు విశ్వనాథ్‌ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు సి.గోదావరి అంజిరెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులకు, అందుకు సహకరించిన జిల్లా, అసెంబ్లి, మండల, బూత్ నాయకులకు, కార్యకర్తలకు బంటు విశ్వనాథ్ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ పటిష్టతకు తన వంతు సహకారం అందిస్తానని బంటు విశ్వనాథ్ పేర్కొన్నారు.

సాయినగర్ కాలనీలో సిసి రోడ్డు పనులకు శ్రీకారం

సంగారెడ్డి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని సాయినగర్‌కాలనీ రోడ్డునంబర్ 5 హైటెన్షన్ రోడ్డులో 45 రూ.లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ భూమి పూజ నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పుష్ప నగేష్ మాట్లాడుతూ రోడ్డు పనులు పూర్తయితే అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని వారికి ప్రయోజనం కలుగుతుందన్నారు. మూడు సంవత్సరాలు విజయవంతంగా బాధ్యతలు పూర్తిచేసుకున్న కార్పొరేటర్‌కు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, వెంకటేశ్వర్లు, యదిరెడ్డి, వీరాంజనేయులు, నాగిరెడ్డి, మాణయ్య, రాజు, పూజిత, లక్ష్మమ్మ, మల్లేష్, చాకలి నర్సింహా పాల్గొన్నారు.

దామోదర్ గెలుపుతో మొక్కు తీర్చుకున్న కౌన్సిలర్

జోగిపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: అందోలు నియోజకవర్గం నుంచి దామోదర్ రాజనర్సింహా గెలిస్తే కాలినడకన ఏడుపాయలకు వస్తానని మొక్కుకున్న అందోలు మున్సిపల్ కౌన్సిలర్ హరిక్రిష్ణగౌడ్ మంగళవారం మొక్కును చెల్లించుకున్నారు. ఆయన తన అనుచరులతో మంగళవారం ఉదయం అందోలు నుంచి కాలినడకన బయలుదేరి ఏడుపాయలకు చేరుకొని, అక్కడ అమ్మవారి ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు. దామోదర్ రాజనర్సింహ గెలపొందటంతోపాటుగా కేబినేట్‌లో ముఖ్యమైన మంత్రి పదవి దక్కటం చాలాసంతోషకరమని వారు ఆనందం వ్యక్తం చేశారు. కాగా కాలినడకన ఏడుపాయలకు వెళ్లినవారిలో రొయ్యల శ్రీను, పుర్ర శ్రీను, నాదులాపూర రమేష్, మ్యాతరి శ్రీను, జెల్ల భాగయ్య పాల్గొన్నారు.

డిమాండ్‌లను సజావుగా తీర్చడమే లక్ష్యం

ఘట్‌కేసర్ ఫిబ్రవరి13,ప్రభాతవార్త : ప్రముఖ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వాణిజ్య వాహన శ్రేణి మారుతి సుజుకి టూర్ శ్రేణి దేశంలో 5 లక్షల విక్రయాల మైలురాయిని చేరుకుంది.వాణిజ్య వాహనాల మార్కెట్ యొక్క డైనమిక్ డిమాండ్లను సజావుగా తీర్చడానికి వృద్ధి అవకాశాలను అందించడం ద్వారా వాణిజ్య చలనశీలత ల్యాండ్ స్కేప్ వ్యూను మార్చిందని ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ శశాంక్ శ్రీవాస్తవ వెల్లడించారు.

వైభవోపేతంగా మార్కండేయ ఉత్సవాలు

రామాయంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : మార్కండేయ జయంతి ఉత్సవాలు అట్టహాసంగా సాగాయి. ఈ సందర్భంగా పద్మశాలీ మహిళలు, సంఘ సభ్యులు మార్కండేయ విగ్రహంతో శోభాయాత్ర చేపట్టారు. అలాగే మహిళలు కలశయాత్ర ఇక్కడి మహాంకాళి ఆలయం నుండి కదిలింది. కార్యక్రమంలో పద్మశాలిఅధ్యక్షుడు మద్దెల రమేష్, పాగాల బాల్‌నర్సయ్య, దేవాలయం చైర్మెన్ మద్దెల సత్యం, మహిళ చైర్మెన్ బల్ల కవిత, మద్దెల వాణి, యువజన విభాగం అధ్యక్షుడు మద్దెల సాగర్‌లు ఉన్నారు.

సిడిపివో ఉద్యోగానికి ఎంపికైన అలైక్య...

రామాయంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : ఇరవై నాలుగేళ్ల వయస్సులోనే ఉన్నత అధికారిని (సీడీపిఓ) ఉద్యోగం సాధించిన అలైక్యకు ఘన సన్మానం జరిగింది. రామాయంపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన మల్లేశం-మన్నెమ్మ కూతురు అలైక్యా పిజి పూర్తి చేసిన పిదప ఈ ఉద్యోగాన్ని సంపాదించింది. వ్యవసాయ కుటుంబంలో పుట్టిన ఆమె పేదరికంలో మగ్గుతూ ప్రభుత్వ విద్యను అభ్యసించి ఇంతటి ఉన్న తాధికారిగా ఎదిగింది. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో సీడిపీఓ అలైక్యా మాట్లాడుతూ తాను ఎన్నో ఒడిదొడుకులు తట్టుకుని ఇంతటి స్థాయికి వచ్చానని చెప్పారు. కటుంబ ప్రోత్సాహమే నన్ను ఎదిగేలా చేసిందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, మాజీ ఎంపిటీసీ సిద్దిరాంరెడ్డి, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారాం, భీమసేన, చేదల్ భాస్కర్‌లు పాల్గొన్నారు.

ప్రతిష్టమైన ప్రగతిని సాధించింది

శామిర్ పేట ఫిబ్రవరి13,ప్రభాతవార్త : బ్యాకింగ్ లైసెన్స్‌తో విస్తృతంగా పనిచేస్తున్న దేశంలో ఏకైక లాభదాయక బహుళ,విభాగం ఫిన్‌టెక్ ఎయిం ్టెల్ పేమెంట్స్ బ్యాంక్ డిసెంబరు 31తో ముగిసిన త్రైమాసికానికి ఏకీకృత ఫలితాలను ప్రకటించింది.ప్రతిష్టమైన ప్రగతిని చూస్తున్న బ్యాంకు ఆదాయంగా రూ.469 కోట్లుగా ఉంది.గతేడాది ఇదే కాలంలో పోల్చితే ఇది 47శాతం అధికం నికర లాభం వచ్చిందని బ్యాంకు లావాదేవిలు జరిపే నెలవారియూజర్ల సంఖ్య 59 మిలియన్లకు పెరిగిందని వెల్లడించింది.

మనూర్ నుంచి నల్గొండ సభకు తరలుతున్న బిఆర్ఎస్ నేతలు

ఝరాసంగం నుంచి నల్గొండ సభకు తరలుతున్న బిఆర్ఎస్ నేతలు

నాగల్‌గిద్ద నుంచి నల్గొండ సభకు తరలుతున్న బిఆర్ఎస్ నేతలు

నల్గొండ సభకు తరలిన బిఆర్ఎస్ నాయకులు

సంగారెడ్డి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: నల్గొండలో బిఆర్ఎస్ నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు జహీరాబాద్ మండలం నుంచి నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నేతృత్వంలో కృష్ణానది జలాల్లో తెలంగాణ హక్కుల పరిరక్షణకు చలో నల్గొండ నిర్వహిస్తున్న కార్యక్రమానికి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కేసిఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ తరలివెళ్లారు. కార్యక్రమంలో ఎంపి టిసి సభ్యులు శంకర్, బస్వరాజ్, తాజా మాజీ సర్పంచ్‌లు చిన్న పటేల్, విజయ్, మండల బిసి సెల్ అధ్యక్షులు అమిత్‌కుమార్, నాయకులు జగదీష్, కిష్టయ్య, పెంటారెడ్డి, సతీష్, శ్రీకాంత్‌రెడ్డి, అభిషేక్ రెడ్డి, తాహెర్, వెంకట్‌రెడ్డి, పర్వేజ్ పాల్గొన్నారు.

మనూర్ నుంచి...

మనూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డ్(కెఆర్ఎంబి) కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక విధానాలను ఖండిస్తూ నల్గొండలో నిర్వహించే భారీ బహిరంగ సభకు పార్టీ మండల అధ్యక్షులు విఠల్‌రావు పాటిల్ ఆధ్వర్యంలో ఆయాగ్రామాల పార్టీశ్రేణులు మంగళవారం తరలివెళ్లారు. నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి సూచనల మేరకు పార్టీ శ్రేణులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో పార్టీకి, కేసిఆర్‌కు, మహారెడ్డి భూపాల్‌రెడ్డికి అనుకూలంగా నినాదాలు చేస్తూ తరలివెళ్లారు. కార్యక్రమంలో నాయకులు, మాజీ సర్పంచ్‌లు పండరి, జనార్ధన్ రెడ్డి, నర్సింలు, సంజీవులు తదితరులు ఉన్నారు.

ఝరాసంగం నుంచి...

ఝరాసంగం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: నల్గొండలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళ వారం నిర్వహించిన సభకు మండలంలోని ఆయా గ్రామాల బిఆర్ఎస్ నేతలు పెద్దసంఖ్యలో తరలి వెళ్లారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనం లో పార్టీ నాయకులు బిఆర్ఎస్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తూ సభకు తరలి వెళ్లారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాచ్నూర్ వెంక టేశం, సంతోష్‌పాటిల్, మాణిక్ ప్రభు పాటిల్, ఎజాజ్ బాబ, మల్లికార్జున్ పాటిల్, సోయల్ రాజు ఉన్నారు.

నాగల్‌గిద్ద నుంచి...

నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నేతలు మంగళవారం నాగల్‌గిద్ద నుంచి నల్గొండలో నిర్వహించే బిఆర్ఎస్ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. కృష్ణ జలాల హక్కుల పరిరక్షణ పేరిట నల్గొండలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నేతృత్వంతో జరిగే సభకు పార్టీ నాయకులు బిఆర్ఎస్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తూ సభకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనంలో తరలివెళ్లారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు రాజ్ రాథోడ్, ఎంపిపి ఉపాధ్యక్షులు పండరి యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు మేత్రి పండరి, నాయకులు నందు పాటిల్, అంజిరెడ్డి, శివరాజ్, విఠల్‌రావు పాటిల్, లక్ష్మణ్, జాదవ్ తదితరులు ఉన్నారు.

జహీరాబాద్ నుంచి నల్గొండ సభకు తరలుతున్న బిఆర్ఎస్ నేతలు



మాజీ ఎమ్మెల్యే మైనంపల్లిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

పార్టీకి కార్యకర్తలే వెన్నుముక

మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

రామాయంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఐకమత్యంలో మెలగాలని మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హన్మంతరావు సూచించారు. మంగళవారం స్థానిక రేణుకా ఎల్లమ్మదేవిఆ ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పెద్ద సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలతో మాట్లాడారు. కొన్ని గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు పరస్పరం ఫిర్యాదులు చేసుకుంటున్నారని, ఇది మంచి పద్ధతి కాదని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని గ్రామాలకు చెందిన ఇరువర్గాల వారితో మాట్లాడి వారిని సముదాయించారు. అంతకు మందు ఆలయ నిర్వాహకులు పల్లె శ్రీనివాస్‌గౌడ్ హన్మంతరావును సన్మానించారు. ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులుపాల్గొని అమ్మవారికి ఓడిబియ్యం పోశారు. పీసీసీ కార్యదర్శి సుప్రభాత్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రామచందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు గంగా నరేందర్, పార్టీ పట్టణ శాఖ కార్యదర్శి అల్లాడి వెంకటేశ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో కొనసాగుతున్న పనులను వెంటనే పూర్తి చేయాలి

పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్

నర్సాపూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: పట్టణంలో కొనసాగుతున్న పనులను వెంటనే పూర్తి చేయాలని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం 6, 7వ వార్డుల్లో నడుస్తున్న మురికి కాలువలు, డ్రైనేజీ తదితర పనులను ఆయన మున్సిఫల్ వైస్ చైర్మన్ ఎండి నహిమొద్దీన్ తో కలిసి ఈ వార్డుల్లో పర్యటించి నడుస్తున్న పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వార్డుల్లో కొనసాగుతున్న పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. అంతేగాక పనులను నాణ్యతగా ఉండెవిదంగా చూడాలని వారికి తెలియజేయడం జరిగింది. ఈసమయంలో మున్సిపల్ చైర్మన్, అశోక్‌గౌడ్, మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్ లతో పాటు కౌన్సిలర్ గొల్ల రుక్కమ్మ, ఫైసల్‌బాయి, సరోష్,నాగభూషణం, ఫేజాన్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ బహిరంగ సభకు తరలిన నాయకులు

నర్సాపూర్, ఫిబ్రవరి 13.ప్రభాతవార్త: నల్గొండ జిల్లాలో జరిగె బిఆర్ఎస్ పార్టీ భహిరంగ సభకు నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ అద్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు బారీ సంఖ్యలో తరిలి వెళ్ళడం జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు వారి వారికి కేటాయించిన వాహానాల్లో బయలుదేరి వెళ్ళారు ఈ సందర్భంగా మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ అబివృద్ధి కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, మరెన్నో ప్రజా సంక్షేమ పథకాలు చేపట్టిన మాజీ ముక్యమంత్రి కెసిఆర్ జలసాధనలో బాగంగా నల్గొండ జిల్లా లో భారీ భహిరంగ సభకు ఆయన రానున్నట్లు తెలిపారు. ఈ జలసాధన ఉధ్యమం ఈరోజు నుండి ప్రారంభమవుతుందని జలసాధన సాధించే వరకు బిఆర్ఎస్ అధినేత మాజీ సిఎం కెసిఆర్ వెంట ఉండి పోరాడుతామని ఆయన తెలిపారు.ఈ మేరకు నల్గోండ భహిరంగ సభకు నర్సాపూర్ నుండి బారీగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళుతున్నందులకు ఈ సందర్భగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తో పాటు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి,పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, కౌన్సిలర్ పంబళ్ళ రాంచందర్,కుమ్మరి నాగేశ్, ఆంజనేయులుగౌడ్, శివగౌడ్,కృష్ణ,నర్సింలు, రాజు,నాగభూషణం, సైఫ్ అలీ తదితర నాయకులు, కార్యకర్తలు నల్గొండ కు తరిలి వెళ్ళిన వారిలో ఉన్నారు.

నల్గొండ బహిరంగ సభకు తరిలి వెళుతున్న బిఆర్ఎస్ నాయకులు

మాట్లాడుతున్న రామాయంపేట సీఐ వెంకటేష్

రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన అవసరం

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త: రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన అవసరం రామాయంపేట సీఐ వెంకటేష్ సూచించారు. మంగళవారం చిన్నశంకరంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు కచ్చితంగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని వాహనాలను నడపాలన్నారు. ద్విచక్రవాహనాలపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించాలని తెలిపారు. టీనేజిలో విద్యార్థులు ఉత్సాహంతో వాహనాలను నడిపితే ప్రమాదంతో అంగవైకల్యంతో బాధ పడాల్సి వస్తుందన్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ వాహనాలను నడపాలని సూచించారు. విద్యార్థులు ఆడవారి పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలని, ఇబ్బందులకు గురిచేస్తే మీ జీవితం జైలు పాలవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ నారాయణ, కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్ర, పోలీసులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

కంటి చూపు మెరుగ్గా ఉండాలంటే టీకా తప్పనిసరి

పిల్లలకు విటమిన్-ఎ టీకాను వేస్తున్న వైద్యాధికారి సాయి సింధూ

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త: పిల్లల కంటి చూపు మెరుగ్గా ఉండాలంటే టీకాను వేయించాలని మండల వైద్యాధికారి సాయిసింధూ తెలిపారు. మంగళవారం పట్టణంలోని అంగన్‌వాడి కేంద్రంలోని విటమిన్-ఏ టీకాలను వేసి మాట్లాడారు. పౌష్టిక ఆహారాన్ని సేవించడం వల్ల పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతందన్నారు. 5 సంవత్సరాలలోపుపిల్లలకు కంటి సమస్యలు రాకుండా విటమిన్-ఎ టీకాను అందిస్తున్నామన్నారు. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామాలలో పిల్లలను గుర్తించి ఈ టీకాను వేయనున్నట్లు ఆమె తెలిపారు.

అగ్నిప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

హత్నూర ఫిబ్రవరి 13: ప్రభాతవార్త: అగ్నిప్రమాద బాదితులను ప్రభుత్వం ఆదుకోవాలని బిఎస్పీ మెదక్‌జిల్లా అధ్యక్షులు కుతాడి నర్సింలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హత్నూర మండలం మాదారం గ్రామానికి వెళ్లి అగ్నిప్రమాద బాధితులను పరామర్శించారు.ఘటన దురదృష్టకరమని అన్నారు. బాదితులు కట్టుబట్టలతో మిగిలారని వారికి తక్షణ ఆర్థిక సహయంగా 5లక్షలు నగదుతో పాటు, ఇల్లు నిర్మాణంకు ఐదులక్షలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్యాస్‌సిలండర్‌పేలి పూరిల్లి దగ్ధం అయిన తీరును తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాలలో గ్యాస్‌సిలిండర్ ప్రమాదాలు నివారణకు ఆవగాహణ కార్యాక్రమాలు నిర్వహించాలని సూచించారు. బిఎస్పీ అధ్యక్షులు నర్సింలుతోపాటు నియోజకవర్గం అధ్యక్షులు జనార్దన్‌గౌడ్, నాయకులు శాంతకుమార్, శ్రీధర్, పవన్ కళ్యాణ్, పవన్‌కుమార్, రవిగౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాదితులను పరామర్శిస్తున్న బిఎస్పీ నాయకులు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

జోగిపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన మండల పరిధిలోని అన్నాసాగర్ సమీపంలో మంగళవారం సాయంత్రం జరిగింది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అల్లాదుర్గం మండలం ముస్లాపూర్ గ్రామానికి చెందిన నాగిని లక్ష్మయ్య జోగిపేట మీదుగా ముస్లాపూర్‌కు వెళ్తుండగా అన్నాసాగర్ సమీపంలో ఎదురుగా వస్తున్న బస్సుఢీ కొట్టడంతో, బైకుపై వెళ్తున్న లక్ష్మయ్యకు కాలు విరగటంతోపాటుగా తలకు తీవ్రగాయలయ్యాయి. కాగా అతనిని వెంటనే జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స చేసి సంగారెడ్డి ఆసుపత్రికి తరలించారు. కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు జోగిపేట ఎస్ఐ అరున్‌కుమార్ తెలపారు.

వార్షిక ఉత్సవాలకు ముస్తాబైన అయ్యప్పస్వామి దేవాలయం

నేటినుండి అయ్యప్పస్వామి దేవాలయం దశమ వార్షికోత్సవాలు

రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : నేడు వసంతపంచమి 14వ తేది బుధవారం నుండి, రథసప్తమి 16వ తేది శుక్రవారం వరకు రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 44వ జాతీయ రహదారిపై వెలసిన శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం దశమ వార్షికోత్సవాలు ప్రారంభం కానున్నాయి. వేద పండితులు ధర్మారం రాజు పంతులు ఆధ్వర్యంలో, ఆలయ పూజారులు కపిల్‌శర్మ, అమిత్‌శర్మల పర్యవేక్షణలో ఈ పూజా కార్యక్రమాలు జరగనున్నట్లు ఆలయ గురుస్వామి, మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ తెలిపారు. తేది 14.2.24 మాఘ శుద్ధ పంచమి బుధవారము రోజున ఉదయం 6 గంటలకు శాంతిపాఠం, గణపతిపూజ, స్వస్తివాచనం, ఋత్విగ్వరణము, సర్వతోభద్ర మండలపూజలు, హోమాలు, మాలమంత్ర హవనాలు, మధ్యాహ్నం 12.05 గంటలకు ధ్వజస్తంభ యంత్రప్రతిష్ట, సాయంత్రం 6 గంటలకు ప్రదోషకాల మండప పూజలు, నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ. తేది 15.2.24 మాఘ శుద్ధ షష్టి గురువారము రోజున ఉదయం 8 గంటలకు ప్రాతఃకాల మండపపూజలు, ఆవాహిత దేవతా హోమాలు, మూలమంత్ర హవనాలు, సాయంత్రం 6 గంటలకు ప్రదోషకాల మండపపూజలు, నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాదవితరణ. తేది 16.2.24 మాఘ శుద్ధ సప్తమి శుక్రవారం రోజున ఉదయం 7 గంటలకు ప్రాతఃకాల మండప పూజలు, హవనాలు, అరుణాపారాయణము, 108 కళశాలచే దేవతామూర్తులకు అభిషేకం, దిన్బలి, మహదాశీర్వాదం, ఆవాహిత దేవతా ఉద్వాసన, తీర్థప్రసాద వితరణ తో ముగుస్తుందని వివరించారు. కార్యక్రమాలు నిర్వహించే మూడు రోజుల పాటు ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నద

పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

స్వయం స్వపరిపాలనలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కొత్తూర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : తిమ్మాపూర్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈసందర్భంగా పెంజర్ల ప్రధానోపాధ్యాయుడు జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ....పిల్లలే ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు చెప్పడం వారి జీవితంలో మరువలేనిదన్నారు. ఇలాంటి రోజులు వారు ఎప్పటికి గుర్తుంచుకుంటారన్నారు. స్వయం పాలన దినోత్సవం అనేది ప్రతి విద్యార్థి జీవితంలో మధుర క్షణంగా నిలిచిపోతుందన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా ఇషాశర్మ, విద్యాశాఖ మంత్రిగా ఎన్. దీపిక, కలెక్టర్‌గా పి.రిషిక, డీఈవోగా ఎండీ హఫ్రున్, ఎంఈవో రాగిణి విధులను చక్కగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.బాలీశ్వర్, పాఠశాల ఉపాధ్యాయులు ఎం.దామోదర్‌రెడ్డి, ఏ.కమలేష్, పి.ఉమాదేవి, ఎన్.మంజుల, ఎం.చంద్రకళ, ఎం.ఝాన్సీలక్ష్మిరాణి తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

ఫర్టిలైజర్ దుఖానంలో రికార్డులు పరిశీలిస్తున్న ఏఓ కృష్ణమేహన్

జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 13,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలో గల ఫర్టిలైజర్ దుఖానాలలో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఏఓ కృష్ణమెహన్ అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుఖానాలను ఆయన తనిఖి చేశారు. ఫర్టిలైజర్ దుఖానుదారులు రైతులకు అందిస్తున్న ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలని అన్నారు. రైతుల వివరాలు తప్పుడుగా నమోదు చేస్తే చర్యలు తప్పవని పెర్కొన్నారు. అధిక ధరలకు విక్రయాలు జరిపితే లైసెన్స్‌లు రద్దు అవుతాయని అన్నారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

రాములు యాదవ్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మేడ్చల్, ఫిబ్రవరి 13. ప్రభాతవార్త : మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు గాదం రాములు సోమవారం గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందగా మంగళవారం గ్రామంలో అంతక్రియలు జరిగాయి. నిస్వార్థ బావంతో పని చేసి నాయకుడు రాములు మృతి పలువురిని కంటతడి పెట్టించింది. అంతక్రియల్లో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్‌రెడ్డి పాల్గొని ఆయన బౌతిక గాయానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ అంతక్రియల్లో మేడ్చల్ మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మాజీ వైస్ ఎంపిపి నర్సింహరెడ్డి, మేడ్చల్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మాజీ సర్పంచ్‌లు బాబు యాదవ్, నర్సింహ, నాయకులు పోచయ్య, వెంకటేష్, గోపాల్‌రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ చైర్మన్ అరుణపై దాడి అమానుషం

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్ గుప్తా

యాచారం ఫిబ్రవరి13,ప్రభాతవార్త : అచ్చంపేట మార్కెట్ చైర్మన్ అరుణ గుప్తపై రైతులు దాడి చేయడం అమానుషమని యాచారం మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వీరముమ్మల శ్రీనివాస్ గుప్త త్రీవంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆర్య వైశ్యులు మార్కెట్ చైర్మన్‌గా ఉండడం కొందరు జీర్ణించుకోలేక ఇలాంటి చర్యలకు పాటుపడుతున్నారని ఆరోపించారు. సమాజంలో అన్ని కులాలతో పాటు వైశ్యులకు కూడా రాజకీయాల్లో ఉండేందుకు హక్కు ఉందని అన్నారు. తుకాలలో మోసాల జరిగితే గీట్టుబాటు ధర లభించకపోతే చైర్మన్‌కు గాని సెక్రటరీకి కానీ లిఖీత పూర్వకంగా ఫిర్యాదు చేయాలని కానీ ఇలాంటి దుశ్యర్యలకు పాల్పడడం సమంజసం కాదని అన్నారు. ఇలాంటి పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేయాలని అన్నారు. దోషులను శిక్షించేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని తెలియజేశారు. ఒక ఆర్యవైశ్య మహిళపై వందలాదిమంది చూస్తుండగా దుశ్యాసనుడిలా చీరలాగడం మంచిది కాదని మన దేశంలో స్త్రీలను ఎంతో గౌరవంగా చూసుకుంటామని అలాంటి స్త్రీని ఆనాటి రాజ్యసభలో ద్రౌపదికి జరిగిన అవమానం ఈరోజు అచ్చంపేటలో ఒక అరుణకు జరగడం ఎంతో బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరబోమ్మల శ్రీనివాస్ గుప్త, నాళ్ల మురళీకృష్ణ గుప్త, తడకమల్ల లక్ష్మణ్ గుప్త, గుద్దేటి ప్రవీణ్ గుప్త, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే యాదయ్యను పరామర్శించిన పట్నం అవినాష్‌రెడ్డి

ఎమ్మెల్యే యాదయ్యను పరామర్శిస్తున్న జడ్పీటీసీ

షాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : కొన్ని రోజులుగా ఆనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి పరామర్శించారు. మంగళవారం ఎమ్మెల్యే కాలె యాదయ్య నివాసంలో కలిసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట అవినాష్‌రెడ్డి సతీమణి సాన్విరెడ్డి, మొయినాబాద్ జడ్పీటీసీ శ్రీకాంత్ అన్నారు.

ఛలో నల్గొండ సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆమనగల్లు నుండి బస్సులో నల్లగొండకు బయలుదేరుతున్న బీఆర్ఎస్ నేతలు పోనుగోటి అర్జున్‌రావు

మేడ్చల్ నుండి నల్గొండ సభకు బయలుదేరి వెళ్లిన బిఆర్ఎస్ నేతలు

ఘట్‌కేసర్ నుంచి నల్లగొండ సభకు వెళ్తున్న బీఆర్ఎస్‌పార్టీ నాయకులు

బహిరంగసభకు తరలుతున్న నాయకులు,కార్యకర్తలు.

నల్లగొండ బహిరంగసభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

కొత్తూర్ మండల నాయకులు...

కొత్తూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : అసెంబ్లీ ఎన్నికల తర్వాత కేసీఆర్ తలపెట్టిన ఛలో నల్గొండ సభకు తరలివెళ్లిన కొత్తూర్ మున్సిపాలిటీ, మండల బీఆర్ఎస్ నాయకులు మంగళవారం నల్గొండలో నిర్వహిస్తున్న కేసీఆర్ సభకు కొత్తూర్ పురపాలక నుండి కడంపల్లి శ్రీనివాస్‌గౌడ్, దేవేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....కేంద్ర ప్రభుత్వానికి కృష్ణ బేసీల్లోని ప్రాజెక్టులను అప్పగించడం సరికాదని అన్నారు. తెలంగాణలో నీటి యాజమాన్యాన్ని కేంద్ర ప్రభుతా ్వనికి అప్పజెప్పుతుండడంతో సీఎం కేసీఆర్ ఈసభను నిర్వహిస్తున్నారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా బేసీన్‌లోని ప్రాజెక్టులపై పెత్తనాన్ని కేంద్రప్రభుత్వానికి అప్పగించొద్దని వారు డిమాండ్ చేశారు. సభకు తరలివెళ్లిన వారిలో మున్సిపల్ వైస్ చైర్మెన్ డోలి రవీందర్, కౌన్సిలర్ మాదారం నరసింహగౌడ్, పెంటన్నోళ్ల యాదగిరి, రాఘవేందర్‌యాదవ్, వి.శ్రీనివాస్, గణేష్, లక్ష్మణ్, నవీన్‌గౌడ్, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఆమనగల్లు మండల నాయకులు ...

ఆమనగల్లు, ఫిబ్రవరి12, ప్రభాతవార్త: ఎన్నికల ముందు అన్నదాతలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రేస్ సర్కారు విఫలం చెందిందని ఆమనగల్లు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావు అన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని రాష్ట్ర ప్రభుత్వానికి త్వరలోనే రైతులు తగిన గుణపాఠం చెబుతారని ఆయన విమర్శించారు. నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన కృష్ణాజలాల సాధన బహిరంగ సభకు మంగళవారం ఆమనగల్లు మండల కేంద్రం నుండి పలువురు బీఆర్ఎస్ నేతలతో కలిసి అర్జున్‌రావు బయలుదేరారు. కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు పరమేశ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వెంకటయ్య, కుమార్, కృష్ణ, జంగయ్య, కేశయ్య, లక్ష్మణ్, సురేష్, బాలరాజు, మల్లేశ్, నర్సింహ్మా, రామకృష్ణ, రమేశ్, విజేందర్ ఉన్నారు.

మేడ్చల్ బిఆర్ఎస్ నేతలు

మేడ్చల్, ఫిబ్రవరి 13. ప్రభాతవార్త : నల్గొండలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు మేడ్చల్ మండల బిఆర్ఎస్ నేతలు తరలివెళ్లారు. మంగళవారం మండల పార్టీ నాయకులు మేడ్చల్‌కు చేరుకుని అక్కడి నుండి బస్సులో అందరు కలిసి వెళ్లారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజమల్లారెడ్డి, సుదర్శన్, యూనుస్ పాష, సత్యనారాయణ, నరేందర్, మహేష్, కరుణాకర్, సంజీవ, నారాయణరెడ్డి, ప్రవీణ్ కుమార్, వెంకట్, విగ్నేష్, నర్సింహ, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ మండల నాయకులు...

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: నల్లగొండలో మంగళవారం జరిగిన బీఆర్ఎస్‌పార్టీ బహిరంగసభకు ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, మండలం నుంచి ఆపార్టీ శ్రేణులు తరలివెళ్లారు. ఓఆర్ఆర్ టోల్‌ప్లాజా వద్ద సీఎంఆర్ హెల్తిసిటీ చైర్మన్ చామకూర భద్రారెడ్డి జెండా ఊపి వాహనాల ర్యాలీని ప్రారంభించారు. నాయకులు గులాబి కండువాలు కప్పుకొని జైతెలంగాణ, కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేస్తూ సభకు బయలుదేరారు. ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మండల ప్రధానకార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులుగౌడ్, మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి, మున్సిపల్ ఉపాధ్యక్షులు పడిగెం వెంకటేశ్వరరావు, ప్రధానకార్యదర్శి బర్ల హరిశంకర్, బిసి సెల్ అధ్యక్షులు సార మురళీగౌడ్, నాయకులు బొట్టు కృపానిధి, కుతుబుద్దిన్, అబ్బగోని నాగరాజుగౌడ్, శ్రీనివాస్ తదితరులు సభకు వెళ్లారు.

బొంరాస్‌పేట్ మండల నాయకులు...

బొంరాస్‌పేట్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త : తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్వర్యంలో మంగళవారం నిర్వహిస్తున్న ఛలో నల్గొండ బహిరంగసభకు బొంరాస్‌పేట్ మండలంనుండి వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు. ఉదయం నుండి టీఎస్ఆర్‌టీసి బస్సులతోపాటు తమ సొంత వాహనాలలో నల్గొండబహిరంగసభకు తరలివెళ్ళారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు యాదగిరి, మహేందర్‌రెడ్డి, జగదీశ్వరయ్య, తిరుపతయ్య, దేశ్యానాయక్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీలను అవమానపరచడం మంత్రి ఉత్తమ్‌కు తగదు

సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మినర్సింహారెడ్డి

కడ్తాల్,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : దేశానికి పట్టకొమ్మలైన గ్రామ పంచాయతీలను ఉద్దేశించి రాష్ట్ర ప్రయోజనాలకు చట్టాలు చేసే నిండు అసెంబ్లీలో గ్రామ పంచాయతీలకు తక్కువచేసి మాట్లాడడం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి తగదని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మి నర్సింహారెడ్డి (ఎల్ఎన్ రెడ్డి) అన్నారు. సోమవారం అసెంబ్లీలో పలు విషయాలపై జరుగుతున్న చర్చలో భాగంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాజీ ఆర్థిక శాఖ మంత్రి ఎమ్మెల్యే హరీష్‌రావును ఉద్దేశించి గ్రామ పంచాయతీలలో మాట్లాడినట్లు చిల్లరగా మాట్లాడుతున్నావని ఎద్దేవా చేయడం తెలంగాణలో ఉన్న 12769 గ్రామ పంచాయతీలను అవమానపరిచినట్లే అనిఅన్నారు. గ్రామ పంచాయతీలలో పార్టీలకతీతంగా సమిష్టిగా కలిసి ప్రశాంతమైన వాతావరణంలో గ్రామాలో జరిగే అభివృద్ధి పనులపై చర్చిస్తారని గుర్తు చేశారు. గ్రామాభివృద్ధికి దోహదపడే ముఖ్యమైన తీర్మాణాలు, ప్రజలకు సేవచేసే కార్యక్రమాలలో గ్రామ పంచాయతీలు అద్భుతంగా పని చేస్తున్నాయని, ప్రతి అభివృద్ధి విషయంపై గ్రామ పంచాయతీలలో చర్చలు జరుగుతాయే తప్ప అనవసర చర్చలు జరగవని తెలిపారు. ప్రస్తుత తెలంగాణ అసెంబ్లీలో ఉన్న మంత్రులు, శాసనమండలి సభ్యులలో చాలామంది గ్రామ పంచాయతీ స్థాయినుంచి రాజకీయంగా ఎదిగిన వారని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల పునర్నిర్మాణంపైనే దేశం పునర్నిర్మాణం ఆధారపడి ఉంటుందని భావించిన గాంధి తన అనుభవాల ఆధారంగా, భారతదేశంలోని అనేక గ్రామీణ ప్రాంతాలను పునర్నిర్మించడానికి తన ఆర్థిక ఆలోచలను పరిచయం చేశాడని తెలిపారు. పంచాయతీ వ్యవస్థ ఏర్పాటైన నాటినుండి గ్రామాలలో జరిగిన ప్రతి అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ పంచాయతీలలో జరిగిన చర్చ ద్వారానే సాధ్యమయ్యాయని తెలిపారు. ఈ సందర్భంలో సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గ్రామ పంచాయతీలను అవమానపరిచే విధంగా మాట్లాడడం ఆయన విజ్ఞతకు వదిలేస్తున్నామని వెంటనే వారి మాటలను ఉపసంహరించుకోవాలని సర్పంచ్‌ల తరపున డిమాండ్ చేశారు. విలేఖరుల సమావేశంలో ఎంపిటిసి లచ్చిరామ్ నాయక్, సర్పంచ్‌లు కృష్ణయ్య యాదవ్, తులసిరామ్ నాయక్, శ్రీనునాయక్, నాయకులు గురిగిళ్ల రామచంద్రయ్య, మూడ అశోక్, రాజేందర్ యాదవ్, జగన్‌యాదవ్, మహేష్, శ్రీకాంత్, శ్రీశైలం, రాజు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

-కరస్పాండెంట్ రాఘవేందర్ యాదవ్

స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

బొంరాస్‌పేట్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త : బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని రెయిన్ బో పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవంను కరస్పాండెంట్ రాఘవేందర్ యాదవ్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల కలలను సాహకారం చేయాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటుగా ఉన్నత ఉద్యోగాలు పొంది ఉన్నత స్థాయిలో ఉంటూ సమాజానికి సేవచేయాలని అయన అన్నారు. అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉదయం ప్రత్యేక దుస్తులను ధరించి ఉపాధ్యాయులుగా తమ పాఠశాలలోని తోటి విద్యార్థులకు పాఠ్యంశాలను బోధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్‌గా సాహితీ యాదవ్, డిఈఓ హర్షిత, ఎంఈఓ రోహిత్, ప్రధానోపాధ్యాయులుగా స్నేహ, డాక్టర్‌గా సాయినిహారిక, పిఈటటీలుగా సాయిరామ్, సునీల్‌తోపాటు 32 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులను నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో శ్యామ్, హైమద్, పార్వతీ, స్వరూప, కవిత, యాదమ్మ, శ్రీవాణి, నవనీత, రూపవతి, శ్రీలత, శ్వేత, సన, పాల్గొన్నారు.

ప్రజలకు మంచినీటి సమస్య రాకుండా చూడండి: ఎంపిపి

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: వచ్చే వేసవికాలంలో ప్రజలకు ఏలాంటి నీటిఎద్దడి రాకుండా తగిన నివారణ చర్యలు తీసుకోవాలని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో మంగళవారం ఆయన అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించారు. పలు కాలనీల్లో తిరుగుతూ నీటి, పారిశుద్యం, కుక్కలు, కోతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణం పూర్తయిన ట్యాంకుకు కనెక్షన్ ఇవ్వకపోవడంతో వ్యవసాయబావుల నుంచి నీటిని మోటార్ల ద్వారా సరఫరా చేస్తున్నారని తెలిపారు. ఇంటి పన్నులు సక్రమంగా వసూలు చేయకపోవడంతో పంచాయతీ సిబ్బందికి ఐదునెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని వెంటనే తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మిషన్‌భగీరథ కింద సరఫరా చేసే నీటిని ట్యాంకులలో క్లోరినేషన్ చేసి పంపించాలని ఆయన సూచించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపిపి సూచించారు. ఎంపిఓ-గ్రామప్రత్యేకాధికారి బి. నందకిషోర్, నీటిసరఫరా ఏఇలు శ్యాంయెల్, హరిణి, ఎంపిటిసి గట్టగళ్ల రవి, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, నాయకులు శ్రీశైలం, భాస్కర్‌గౌడ్, బాలరత్నం, మల్లేశ్, నాగరాజు, చిరంజీవి, రాము తదితరులు పాల్గొన్నారు.

ఎదులాబాద్‌లో పర్యటిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

దొరసాని బంజారా సాంగ్ పోస్టర్ విడుదల చేసిన జడ్పీటిసి

పోస్టర్‌ను విడుదల చేస్తున్న జడ్పీటిసి

కడ్తాల్,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : కడ్తాల్ మండల కేంద్రంలో దొరసాని బంజారాసాంగ్ పోస్టర్న్ గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటి జిల్లా సభ్యులు కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా లాంచ్ చేశారు. ఈ పాట రేపు ఉదయం 8 గం.లకు దిల్దార్ ధనరాజ్ యూట్యూబ్ ఛానల్‌లో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా జడ్పీటిసి మాట్లాడుతూ బంజారా పాటలు సోషల్ మీడియాలో అందరికి అందుబాటులో ఉంటున్నాయని సూచించారు. బంజారాల సంస్కృతి సాంప్రదాయాలను నిలబెట్టడం కోసం యువకులు చేసిన కృషిని కొనియాడారు. జాతి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడం కోసం యువకుతు ఇదేవిధంగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మినరసింహారెడ్డి, డైరెక్టర్ సేవ్య, మాజీ వార్డు సభ్యులు శ్రీను, భీమన్, నాయకులు శ్రీను, రాజశేఖర్, ధనరాజ్, పాండు, సూర్య, మహేష్, శ్రీను, యువకులు పాల్గొన్నారు.

కొండా విశ్వేశ్వర్‌రెడ్డి బ్యాగుల పంపిణీ

బ్యాగులు పంపిణీ చేసిన విశ్వేశ్వర్‌రెడ్డి

దోమ.పిబ్రవరి 13 ప్రభాతవార్త : భారతదేశం అన్ని రంగాల్లో అబివృద్ధి చెందాలంటే ప్రదానమంత్రి నరేంద్రమోడి మళ్ళి అదికారంలోకి రావాలని భారతీయ జనతాపార్టీ మాజి పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నాడు దోమ మండల కేంద్రములో ప్రదానమంత్రి నరేంద్రమోడి, ఆయన చిత్రాలతో కూడిన సరకుల బ్యాగులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవచ్చె పార్లమెంటు ఎన్నికలకు ప్రజలంత సహకరించి బిజేపి ప్రభుత్వానికి మద్దతు తెలుపాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని బిజెపి ప్రభుత్వం దేశాన్ని రక్షిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమములో జిల్లా అద్యక్షులతో పాటు, దోమ మండల బిజెపి అద్యక్షులు శేరి రాంరారెడ్డి, అన్ని గ్రామాల బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగదేవతకు ప్రత్యేక పూజలు..అన్నదానం

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో మంగళవారం నాగదేవతకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని వంజరివాడలోని నాగదేవత ఆలయం 15వ వార్షికోత్సం సందర్భంగా మహిళలకు పుట్టకు భక్తి, శ్రద్దలతో పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి నాగదేవతకు పసుపు, కుంకుమ, పూలు, నైవేధ్యం సమర్పించి చల్లంగా చూడాలని వేడుకున్నారు. ఈసందర్భంగా నిర్వహకులు భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయగా గ్రామప్రజలు అధిక సంఖ్యలో వచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈకార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, వంజరిబస్తీ నాయకులు, యూత్‌ల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

ఎదులాబాద్‌లో అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

లబ్దిదారులకు చెక్కుల పంపిణీ

లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి

దౌల్తాబాద్,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త: దౌల్తాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం రోజు కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ప్రత్యేకాధికారి కె.వెంకట్ రెడ్డి అబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 87 మంది అబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట్రావు, వీరన్న, వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ మంజుల దస్తప్ప, సాయిలు, వెంకట్‌రాములు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కొడంగల్,ఫిబ్రవరి 13ప్రభాతవార్త కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో లయన్స్‌క్లబ్ అఫ్ కొడంగల్ వారి అద్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 130 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 35 మంది కంటి చూపు సమస్యతో బాధపడుతున్నట్లు గుర్తించామని కంటి వైద్య నిపుణులు డాక్టర్ హరినాథ్‌నెహ్రు తెలిపారు. అలాగే కంటి శుక్లాలు ఉన్నట్లు గుర్తించిన 35 మందికి ఐఓఎల్ అపరేషన్‌ల నిమిత్తం మహబుబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కందూరి రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించనున్నట్లు తెలిపారు.

అమరవీరుల జోహార్ల సమావేశానికి హాజరవ్వండి

దోమ.ఫిబ్రవరి 13 ప్రభాతవార్త. నేడు బుదవారం నాడు దోమ మండల కేంద్రములో జరిగే అమరవీర జవాన్ల జోహార్ల సమావేశానికి అందరు హజరు కావాలని రాకొండ గ్రామానికి చెందిన మాజి సైనికుడుగురునాథ్‌రెడ్డి తెలిపారు. పుల్వామా ఉగ్రవాదదాడిలో మృతి చెందిన జవాన్లకు జోహార్‌ల కార్యక్రమం ఉద యం9 గంటలకు జరిగే సమావేశానికి ప్రజలందరు హజరుకావాలని కోరారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT : L.B. NAGAR
O.S. NO. 35 OF 2024

Between:-
Smt. Puvvada Varalakshmi And others
...Plaintiffs
and
1. The Tahsildar, Saroornagar Mandal, Ranga Reddy District
2. The Tahsildar, Abdullapurmet mandal, Ranga Reddy District
3. All Concerned
... Defendants

To
All Concerned
Take notice that the plaintiffs herein have filed the above suit for declaration to declare them as legal heirs and successors of deceased **Puvvada Gopala Krishna Murthy,** who are widow and children of the said deceased who died on 25-08-2017,in respect of the suit **Schedule "A" Property** residential house bearing no.8-8-139, constructed on plot bearing no. c/94 (consisting of ground + first floor) admeasuring 240 sq.yards or 200.66 sq.mtrs, in sy.nos.250 to 260, 263 to 304, ward no.8, block no.8, situated at Green Park Colony, Road no. 16, Karmanghat Village, Saroornagar Mandal, under GHMC Saroornagar Circle, Ranga Reddy District and bounded by: North: 30' feet wide Road ; South : Plot no.62/1; East: plot no.93 and West: Plot no.95. and Schedule "B" Property open land Bearing plot no.76, in sy.no.966 (p), Admeasuring 200 sq.yards or 167.21 sq.mtrs, situated at Koheda Village and Grampanchayath, now Abdullapurmet mandal, Ranga Reddy District and Bounded by: North: Neighbour's land; South:33' wide road East :33' wide road; West : Plot no.75; the above case is posted to 1-3-2024 for your appearance. If anyone having any objection, hereby directed to appear before this Hon'ble court on 01-03-2024 at 10.30 a.m. by personally or through an advocate, failing which the matter will be decided on merits.
//BY ORDER OF THE COURT//
**Sd/-

పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

కొడంగల్,ఫిబ్రవరి 13ప్రభాతవార్త

కొడంగల్ పట్టణంలోని బాలికల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చక్కటి బోధనతో అలరించారు.స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా రాంచరణ్,డీఈఓగా శివశంకర్,ఎంఈఓగా ఉజైఫాన్‌లతో పాటు పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తు తోటి విద్యార్థులకు చక్కటి బోధనతో అలరించారు.స్వయం పరిపాలనలో చక్కని ప్రతిభ కనబర్చిన ప్రధానోపాధ్యాయులు రాంచరణ్,డీఈఓ శివశంకర్,ఎంఈఓ ఉజైఫాన్‌లకు పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు,ఉపాధ్యాయులు అబ్దుల్ హక్,వెంకటేశం,సాలిభాయి, సబీహబేగం,నసీంబాను తదితరులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

16న జరిగే గ్రామీణ బందును విజయవంతం చేయాలి

బందుకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

యాచారం ఫిబ్రవరి13,ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న చేపడుతున్న గ్రామీణ బందు విజయవంతం చేయాలని ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. మంగళవారం యాచారం మండలంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అతిథిగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహా హాజరై ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని రైతుల నడ్డి విడిచే నల్ల చట్టాలను ఉపసంహరించుకోవాలని పెరిగిన పెట్రోల్ ,డిజిల్ ధరలను తగ్గించాలని రైతులు సబ్సిడి రుణాలు అందించాలని డిమాండ్ చేశారు.16న ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆలంపల్లి జంగయ్య, ముచ్చర్ల లాజర్ ఆలంపల్లి యాదయ్య,వడ్డేమోని భూషణ్ ,గడ్డం యాదగిరి,ఆలంపల్లి పెంటయ్య,రాజు,రాకేష్,సంజీవ ,మధు ,లక్ష్మయ్య,గోదాస్,మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

యాచారం ఎంపిడివోగా నరేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

యాచారం ఫిబ్రవరి13,ప్రభాతవార్త :

యాచారం మండలం నూతనంగా అభివృద్ధి అధికారిగా నరేందర్ రెడ్డి మంగళవారం తన చాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు.ఎంపిపి కొప్పు సుకన్య భాష వారిని ఘనంగా స్వాగతిస్తూ సన్మానించారు.గతంలో యాదాద్రి భువనగిరి నుండి ఇక్కడికి బదిలిపై వచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపివో ఉమారాణి,పంచాయతీ ఉస్మాన్,సూపరిండెంట్ శైలజ,వివిధ గ్రామాల గ్రామపంచాయతీ సెక్రటరీ మండల కార్యదర్శి,పంచాయతీ ఏఈ ఉస్మాన్, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

పడకేసిన నిఘా నేత్రం....

ఆలయంను పరిశీలిస్తున్న ఇన్స్పెక్టర్ నరసింహారావు, కౌన్సిలర్

కొత్తూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :

పడకేసిన నిఘానేత్రం విచ్చలవిడిగా దొంగతనాలు చేసుకునేందుకు సువర్ణ అవకాశంలా మారిపోయింది. నెలరోజుల వ్యవధిలోనే మండలంలోని రెండు దేవాలయాల్లో దొంగతనాలు జరగడం చర్చనీయాంశంగా మారింది. కొత్తూర్ పురపాలికలోని 6వ వార్డు భవానినగర్ కాలనీలో మందోని బాయ్ మైసమ్మ దేవాలయంలో సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అమ్మవారికి సబంధించిన హుండీతోపాటు విలువైన వస్తువులు సుమారు రెండు తులాల బంగారం, 30 నుండి 40తులాల వెండి దీంతో పాటు ఇత్తడి వస్తువులు, పూజా సామాగ్రి దొంగిలించినట్లు ఆలయ ధర్మకర్త మలిపెద్ది విశ్వంగుప్తా తెలిపారు. సమాచారం అందుకున్న స్థానిక కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్‌తోపాటు ఇన్స్పెక్టర్ నరసింహారావు ఆలయ పరిసరాలను పరిశీలించారు. దీంతో చుట్టుపక్కల పోలీసువారు ఏర్పాటు చేసీన సీసీ కెమెరాలు సరిగా పనిచేయకపోవడంతో దొంగలను గుర్తించడం అతి కష్టంగా మారింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పనిచేయని కెమెరాలను సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

బాధిత కుటుంబానికి విష్ణువర్ధన్‌రెడ్డి ఆర్థిక సహాయం

పెద్దేముల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

బాధిత కుటుంబానికి ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి ఆర్థిక సహాయం చేసి తన ఉదారతను చాటుకున్నారు. పెద్దేముల్ మండల కేంద్రానికి చెందిన దరిమిది రవి ఆనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎస్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, విష్ణు అన్న యువసేన సభ్యుల ద్వారా భాధిత కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా విష్ణు అన్న యువసేన సభ్యులు పర్యాద రవి, కిరన్, మెకల రాములు, పిల్లి మల్లేష్, బాల్‌రాజ్, పడగల రవి, వెంకటయ్య తదితరులు మాట్లాడుతూ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి భాధిత కుటుంబాలకు అండగా నిలబడి వారికి ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయమని అన్నారు. ద్యావరి విష్ణు అన్నను ఆదర్శంగా తీసుకొని మరికొందరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

కోటీ 25 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

-పోచారం మున్సిపల్ సర్వతోముఖాభివృద్ధికి కృషి : చైర్మన్ కొండల్ రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

మున్సిపల్ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో మంగళవారం చైర్మన్ కొండల్ రెడ్డి మున్సిపల్ సాధారణ నిధులు దాదాపు ఒక కోటీ 25 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, భూగర్భడ్రైనేజీ నిర్మాణ పనులకు చైర్మన్ కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రజలకు అవసరమైన టువంటి సీసీ రోడ్లు, భూగర్భడ్రైనేజీ నిర్మాణ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్లు, లైట్లు, తాగునీటి వసతి వంటి ప్రధాన సదుపాయాలను కల్పిస్తున్నామని అన్నారు. మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీ 6 వ వార్డులో అంచనా వ్యయం పది లక్షలతో సీసీ రోడ్డు పనులకు చైర్మన్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. రాజీవ్ గృహకల్ప కాలనీలోని 8 వ వార్డులో దాదాపు పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన, అన్నోజిగూడ 11 వ వార్డులో 20 లక్షల రూపాయల నిధులతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన, 15 వ వార్డులో 30 లక్షల నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన, 16 వ వార్డులో పది లక్షల నిధులతో డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ, 17 వ వార్డులో పది లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ, 13 వ వార్డులో 15 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన, 18 వ వార్డులో పది లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ

పోచారం మున్సిపల్ రాజీవ్ గృహకల్ప 6 వ వార్డులో పది లక్షల నిధులతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేసిన చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు.

చేశారు. మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నానవత్ రెడ్యానాయక్, కమిషనర్ పి. వేమన రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి, బి. హిమ, నల్లవెల్లి లక్ష్మీశేఖర్ ముదిరాజ్, అబ్బవతి సరిత, ఎస్. సుధాలక్ష్మి, మోటుపల్లి పోచమ్మశ్రీనివాస్, సామల శ్రీలతబుచ్చిరెడ్డి, బద్దం మమతజగన్‌మోహన్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎండీ. అక్రం అలీ, ఏఈ. నరేశ్, పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్ వాణి, నాయకులు అబ్బవతి నర్సింహ, ఎం. నరేందర్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్, సురేశ్, కొమ్మిడి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ మీద సెల్‌టవర్ తొలగించాలని ధర్నా

మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్‌సీనగర్ కాలనీవాసులు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మున్సిపల్ ఎస్ఎఫ్‌సీనగర్‌లో స్కూల్ మీద ఏర్పాటు చేసిన సెల్‌టవర్‌ను వెంటనే తొలగించాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించి ధర్నాకు దిగారు. 2వ వార్డు కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నార్ల మల్లేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో కాలనీవాసులు ధర్నా చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ స్కూల్ మీద సెల్‌టవర్‌పై అధికారులు చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. కేంద్రీయ విద్యాలయ ఎదురుగా బిజెపి నాయకుడు మామ్స్ ఎంజిల్స్ పేరుతో ప్రైవేటు స్కూల్ నడుపుతూ పైన సెల్‌టవర్ ఏర్పాటు చేయించాడని ఆరోపించారు. విద్యార్థుల ప్రాణాలతో స్కూల్ యాజమాన్యం, సెల్‌టవర్ నెట్‌వర్క్ నిర్వహకులు చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూల్‌పైన సెల్‌టవర్‌కు అనుమతి ప్రతిపాదన చేస్తే మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి పరిశీలించకుండా ఆమోదం పంపించడం దారుణమన్నారు. అనంతరం వారు మున్సిపల్ కమీషనర్ సాబేర్‌ఆలీని కలిసి సమస్యను వివరించగా అనుమతి జిల్లా కలెక్టర్ జారీ చేశారని తమ పరిధిలో లేదని కాలనీవాసులకు వివరణ ఇచ్చుకున్నారు.

కొడంగల్‌లో షాదీఖానా నిర్మాణం చేపట్టాలి

-కడా ప్రత్యేకాధికారికి మైనార్టీ నాయకులు వినతి

కొడంగల్,ఫిబ్రవరి 13ప్రభాతవార్త

కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో మినీ హౌజ్,షాదీఖానా(ఉర్దూ ఘర్) నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని పట్టణ ముస్లీం,మైనార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు వారు మంగళవారం పట్టణ కేంద్రంలోని కడా కార్యాలయంలో కడా ప్రత్యేకాధికారి వెంకటరెడ్డికి వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వంత నియోజకవర్గంలో మినీ హౌజ్, షాదీఖానా(ఉర్దూ ఘర్) నిర్మాణం చేపట్టాలని కోరారు.కొడంగల్ మున్సిపల్ పరిధిలోని తాండూర్ రోడ్డులో శిధిలావస్థకు చేరిన షాదీఖానా స్థానంలో మినీ హౌజ్ నిర్మాణంతో పాటు కొడంగల్‌లో షాదీఖానా నిర్మాణానికి స్థలం కేటాయింపుతో నిధులు మంజూరీ చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు మైనార్టీ నాయకులు ఎస్ఎం.గౌసన్,కొడంగల్ కాంగ్రేస్ మైనార్టీ సెల్

కడా ప్రత్యేకాధికారికి వినతిపత్రం అందిస్తున్న మైనార్టీ నాయకులు

అధ్యక్షులు అసీఫ్‌ఖాన్,మహ్మద్ షాకీర్ ఖాద్రీ,అశ్వాక్,హమీద్ అలీ,మహ్మద్, రహీమ్,మౌలానా హఫీజ్,మహ్మద్ అబ్దుల్ కరీం,ఇష్రాఫ్,ఇమామ్ ఖాసీం రుక్ముద్దిన్, సయ్యద్ ఇసాక్ పాషా,షేక్ సాబిర్,ఎ.కరీం,మహ్మద్ ఖదీర్ తదితరులు ఉన్నారు.

మార్కెట్ చైర్మన్ అరుణ గుప్తపై దాడి అమానుషం

-ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు బాలేశ్వర్‌గుప్త,కట్కం శివకుమార్‌గుప్త

కొడంగల్,ఫిబ్రవరి 13ప్రభాతవార్త

ఉమ్మడి మహబుబ్‌నగర్ జిల్లా అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్మేన్ అరుణపై రైతులు దాడి చేయడం అమానుషమని తెలంగాణా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు బాలేశ్వర్‌గుప్త,వికారాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త, కార్యదర్శి మాలే లక్ష్మణ్,సంఘం సంయుక్త కార్యదర్శి కట్కం వీరేందర్‌గుప్తలు అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతు ఆర్యవైశ్యులు మార్కెట్ కమిటీ చైర్మేన్‌గా ఉండడం కొందరు జీర్ణించుకోలేక ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.సమాజంలో అన్ని కులాలతో పాటు ఆర్యవైశ్యులకు కూడా రాజకీయాల్లో ఉండేందుకు హక్కు ఉందని అన్నారు.తూకాలలో మోసాలు జరిగితే అలాగే గిట్టుబాటు ధర లభించకపోతే చైర్మేన్‌కు లేదా సెక్రటరీకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలన్నారు.అక్కడ న్యాయం జరుగకపోతే రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగానికి లేదా సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని లేదా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయాలి..కానీ ఒక మహిళ అని చూడకుండా పాశవికంగా ప్రవర్తించడం,దుశ్చర్యలకు పాల్పడడం సమంజసం కాదన్నారు.అమెను కొట్టుకుంటూ తీసుకురావడం అమానుషమన్నారు.దోషులు ఎవరైనా ఉపేక్షించకుండా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఇప్పటివరకు ఎందరో వివిధ రకాల రాజకీయ హోదాల్లో చైర్మేన్‌లు చేసిన వారు ఉన్నారని,కానీ ఏ మార్కెట్ కమిటీ చైర్మేన్‌పై ఈ విధంగా అక్రమంగా దాడి చేయలేదన్నారు.సమాజంలో బౌతిక దాడులు ఎవరు చేసినా కఠిన చర్యలు తీసుకొని రాబోయే రోజుల్లో ఎవరు కూడా దస్సాహసానికి పాల్పడకుండా ప్రభుత్వం వ్యవహరించాలని వారు డిమాండ్ చేశారు.ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేయాలని పేర్కొన్నారు.దోషులను శిక్షించేంత వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టేందుకు కూడా ఆర్యవైశ్యులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

మాజీ సిఎం కెసిఆర్ వ్యాఖ్యలపై కెఎల్ఆర్ ఆగ్రహం

శంషాబాద్ ఫిబ్రవరి13,ప్రభాతవార్త :

నల్గొండ బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేసిన వ్యాఖ్యలపై చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నాయకుడు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ..శాసనసభ సమావేశాలకు హాజరయ్యే దమ్ము లేకనే ఉద్దేశపూర్వకంగా దుమ్మా కొట్టాడని అసెంబ్లీలో మాట్లాడకుండా ఫామ్‌హౌస్‌లో రెస్ట్ తీసుకున్నాడని ఆయన ఎద్దేవా చేశారు.శాసనసభకు వస్తే గతంలో ఆయన చేసిన తప్పలని బయటపడతాయని భయపడి సమావేశాలకు రాలేదని ఆరోపించారు.శాసనసభ వేదికను వదిలిపెట్టి నల్లగొండలో ఉద్యమ సభ పేరుతో సమావేశం ఏర్పాటు చేయడం ఏమటని ఆయన ప్రశ్నించారు.నాడు కృష్ణా జలాల వాటా కోసం ట్రిబ్యునల్ సమావేశాలు జరిగేతే ఏనాడు కూడా కెసిఆర్ హాజరు కాలేదని ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ప్రజలను మభ్య పెట్టడం కోసం నాటకాలు ఆడుతున్నారని కిచ్చనగారి లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

వీధి కుక్కల బారినుంచి ప్రజలకు రక్షణ కల్పించాలి

-టీపీసిసి మైనార్టీ కన్వీనర్ యండి.రియాజ్

వీధి కుక్క దాడిలో గాయపడ్డ బాలుడు

పెద్దేముల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

వీధి కుక్కల బారి నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ యండి. రియాజ్ అన్నారు.ఈ మేరకు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారికి,కారోబార్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యండి రియాజ్ మాట్లాడుతూ పెద్దేముల్‌లో వీధికుక్కలు చిన్నపిల్లలపై దాడులు చేస్తున్నాయని అన్నారు. అంతేగాకుండా రోడ్లపై నుంచి వెళ్ళేవారితో పాటు స్కూల్ పిల్లలపై దాడులు చేస్తు భయాభ్రాంతులకు గురి చేస్తున్నాయని అన్నారు. సంబందిత అధికారులు స్పందించి వీధి కుక్కల బారి నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో వార్డు మెంబర్లు మల్లేశం, ఫయాజ్, గ్రామస్థులు సామ్యుల్, బసప్ప, శ్రీనివాస్, కోళ్ళ గోపాల్ ఉన్నారు.

రైతుల సంక్షేమానికి భారతీయ కిసాన్ సంఘ్ కృషి

శివారెడ్డిగూడలో బికెఎస్ సభ్యత్వ నమోదులో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, అంజిరెడ్డి తదితరులు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

పార్టీలు వేరైనా రైతులంతా ఒకటేనని సమస్యలపై సమిష్టిగా పనిచేయాలని భారతీయ కిసాన్ సంఘ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలో బికెఎస్ జిల్లా కార్యవర్గసభ్యులు కొంతం అంజిరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి నాయకత్వంలో పలువురు రైతులకు భారతీయ కిసాన్ సంఘ్ సభ్యత్వం అందజేశారు. ప్రతి రైతు తప్పకుండా బికెఎస్‌లో సభ్యత్వం తీసుకోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో బికెఎస్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు కె.సురేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రామలింగారెడ్డి, జిల్లా కార్యవర్గసభ్యులు కొంతం అంజిరెడ్డి, జిల్లా కార్యదర్శి పి.సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు. రైతు సేవా సహకార సంఘం మాజీ డైరక్టర్లు ఆకిటి నర్సింహ్మారెడ్డి, బొక్క ప్రభాకర్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు బొక్క జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ సభకు తరలివెళ్లిన శంషాబాద్ నాయకులు

శంషాబాద్ ఫిబ్రవరి13,ప్రభాతవార్త :

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛలో నల్గొండ ఉద్యమ కార్యక్రమానికి శంషాబాద్ మండల నుండి ఆపార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.శంషాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు కొడిగంటి చంద్రారెడ్డి,మున్సిపల్ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్,మండల సీనియర్ నాయకుడు నీరటి రాజు ముదిరాజ్,మున్సిపల్ నాయకుడు కొలను మహేందర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నేతృత్వంలో పెద్దసంఖ్యలో వాహనాలతో శంషాబాద్ నుండి ర్యాలీగా వెళ్లారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కృష్ణా జిల్లాల వాటాలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నదని దీనిపై ప్రజలను చైతన్యవంతం చేయడం కోసమే చలో నల్గొండ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

ఉరి వేసుకుని యువకుడి మృతి

జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 13,(ప్రభాతవార్త): ప్రేమ విఫలమైనందున ఉరి వేసుకుని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లాల్‌పహాడ్‌లో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మధ్యప్రదేశ్ రాష్ట్రం, రేవా జిల్లాకు చెందిన మోహాన్ సాకేత్(20) లాల్‌పహాడ్‌లోని బిస్కెట్ పరిశ్రమలో కూలీ పని చేసుకుంటు జీవనం సాగిస్తున్నాడు. కాగ ఆతను తన గ్రామంలో ప్రమించిన అమ్మయికి పెళ్లి అయిందని తెలువడంతో సోమవారం రాత్రి తాను వుండే రూమ్‌లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డికి ఘన సన్మానం



బదిలీపై వెళ్తున్న మున్సిపల్ కమీషనర్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

కొడంగల్,ఫిబ్రవరి 13ప్రభాతవార్త

కొడంగల్ మున్సిపల్ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తు బదిలీల్లో భాగంగా హైద్రాబాద్ పరిధిలోని నార్సింగ్‌కు బదిలీపై వెళ్తున్న ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని మున్సిపల్ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ అధికారులు భరత్, నరేష్,మహేష్,బుక్క విజయ్‌కుమార్,నాగరాజ్,ఆశప్ప తదితరులు మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డికి పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కొడంగల్ మున్సిపల్ కమీషనర్‌గా పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించారని అన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నామమాత్రంగా ఉన్న పదవికి రాజీనామా చేశా..

-ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు తోలు వెంకటయ్య

**బొంరాస్‌పేట్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త ఃఃః